శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త


## మంత్రి పార్థ సారధి కి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆత్మీయ ఆహ్వానం



**కోవూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆత్మీయ అతిధ్యం స్వీకరించి తేనిటీ విందుకు హాజరయ్యారు. శుక్రవారం నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసానికి విచ్చేసిన మంత్రి పార్థ సారధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పుష్పగుచ్ఛంతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇంట మంత్రి అల్పాహార విందు ఆరగించారు. ఈ తేనీటి విందులో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్లసురేష్, కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, డిప్యూటీమేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష





**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం నుంచి కమిషనర్ సూర్యతేజ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో టిడ్కో గృహాలనిర్మాణం, నూతన లబ్ధిదారులకు గృహాల కేటాయింపు, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వేసవికాలం దృష్ట్యా ప్రజలందరికీ తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆస్థి పన్నుల వసూళ్లు, భవన నిర్మాణాల అనుమతులు, పి.ఎమ్. సూర్య ఘర్ బిజిలి యోజన సోలార్ విద్యుత్తు ఏర్పాటు, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, రెడ్యూస్, రీ యూజ్, రీసైకిల్ విధానం, డ్రైను కాలువల పూడికతీత, పచ్చదనంపెంపు, పార్కుల ఏర్పాటు తదితర అంశాలపై నెల్లూరునగరపాలక సంస్థ ప్రగతినిఅడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్‌నందన్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన చంద్రమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎండీ రాజబాబు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 10గంటలకు అల్లీపురంలో ఉన్న రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్థసారధికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయన తనయుడు రాజగోపాల్‌రెడ్డిలు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అల్పాహార విందు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫలితాలే ఉపాధ్యాయులకు పనితీరుకు నిదర్శనం : ఏంఈవో



**వలేటివారిపాలెం ఏప్రిల్ 4, ప్రభాత వార్త** విద్యార్థులు సాధించిన ఫలితాలే ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమని వలేటివారిపాలెం స్థానిక ఎంఈవో-2 ఏ.మల్లికార్జునరావు అన్నారు. విద్యాభ్యాసంలో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులుకు సమాజంలో లభించే గౌరవం, గుర్తింపు వర్ణనాతీతం అన్నారు. అటువంటి ఉపాధాయులుకు పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ ప్రజామన్ననలు లభిస్తాయన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆయా పాఠశాలల వాతావరణం, విధినిర్వహణలో ఉపాధ్యాయుల అంకితభావం ప్రభావితం చేస్తాయని ఎంఈవో అన్నారు. ఇటీవల నలదలపూరు ఎస్సీ కాలనీ పాఠశాలలో స్టీఫెన్ అనే విద్యార్థి కేంద్ర ప్రభుత్వరంగస ంస్థ అయిన నవోదయ పాఠశాల ప్రవేశపరీక్షలో పాల్గొని 6వతరగతిలో సీటు సంపాయించారు. ఈ నేపద్యంలో హెచ్ఎం లెనినా అధ్యక్షతన సదరు విద్యార్థికి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోతోపాటు హైస్కూలు హెచ్ఎం మాధవరావులు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసంగించారు. మల్లికార్జున మాట్లాడుతూ పలువురు తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్ల మోజులో ప్రభుత్వ పాఠశాలల పట్ల నిర్లక్ష్యదోరణి ప్రదర్శిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. హెచ్ఎం మాధవరావు మాట్లాడుతూ తాను తన పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించినట్లు చెప్పారు. స్టీఫెన్‌కి మంచి విద్యాబోధన అందించిన క్లాస్‌టీచరు రమణమూర్తిని విద్యార్థి తండ్రి ఏశోబుతో పాటు టీచర్లు కల్పన, బాబు, తిరుపాలు తదితర వక్తలు ప్రశంసించారు. స్టీపెన్‌ను అభినందించారు. ఎస్ఎంసీ చైర్మన్ మానస సన్మానించారు. టీచరు రమణమూర్తి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు చిరస్మరణీయమన్నారు. మాజీ డీజీపీ మన్నం మాలకొండయ్యలాంటి ప్రముఖలకు నెలవైన నలదలపూరులో తన తండ్రితో పాటు తాను టీచర్లుగా పనిచేయడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీచరు ఎం. సునీతతోపాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రానున్న శ్రీరామనవమి ఉత్సవాలకు పర్మిషన్ కంపల్సరీ



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** 6వ తేదీ ఆదివారం జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుకోవాలంటే పోలీసు పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో శ్రీరామనవమి జరుపుకునే ప్రతి ఒక్కరూ వచ్చి తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్‌లో పర్మిషన్ తీసుకుని ఆ గ్రామాలలో ఉత్సవాలు నిర్వహించే వారు కమిటీ మెంబర్‌లతో సహా వారి పేర్లు కమిటీసభ్యుల పూర్తి వివరాలు పోలీసుస్టేషన్‌లో పొందుపరచాలని ఎస్సై వీరేంద్ర బాబుతెలిపారు. అలాగే డీజేలు, గ్రూప్ డాన్స్‌లు, కోలాటాలు, కీలుగుర్రాలు, గ్రామ ఉత్సవాలు అలాంటివి జరుపుకునేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఏ గ్రామంలో అయితే దేవాలయాల వద్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నారో ఆ కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అలాగే బాణసంచా కాల్చేటప్పుడు గ్రామంలో దేవాలయాల వద్ద కాల్చకుండా జన సంచారం లేని ప్రదేశాలలో కాలుస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు తెలిపారు. గ్రామాలలో దేవుడు ఊరేగింపు జరిగేటప్పుడు ఎవరైనా మద్యం సేవించి దేవుని వెంట తిరుగుతూ ఉంటే వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని దానికి ఆ గ్రామ పెద్దలే బాధ్యత వహిస్తూ అలాగే దేవాలయ కమిటీ సభ్యులు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ, రూరల్ డీఎస్పీ ముత్తుకూరు సర్కిల్ సీఐలు ఆదేశం మేరకు శ్రీరామనవమి ఉత్సవాలకు పర్మిషన్ లేకుండా ఉత్సవాలు గాని, గ్రూపు డాన్సులు గాని, బాణ సంచాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.924 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టాకు 330 , కండలేరు వరద కాలువకు100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.833మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# అర్హత గల ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి మంత్రి పార్థసారథి టీపీ గూడూరు మండలంలోని వరిగొండ, పొదలకూరు మండలంలోని చిట్టేపల్లి తిప్ప గ్రామాల్లోని పేదల గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం జెడ్పి హాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సర్వేపల్లి, కావలి ,కోవూరు, ఉదయగిరి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, నుడా చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ యం డి రాజబాబు, జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ లతో కలసి జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతి గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ పేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు మొత్తాలను మంజూరు చేశామన్నారు. ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, ఆదివాసి గిరిజనులకు లక్ష రూపాయల వంతున మంజూరు చేసామన్నారు. ప్రస్తుతమున్న అధిక ధరలను దృష్టిలో ఉంచుకొని పేద ఎస్సీ, ఎస్ టి, బీసీలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ గృహ నిర్మాణ యూనిట్ కాస్ట్ ను 1.8 లక్షల నుండి 2.5 లక్షల వరకు పెంచామన్నారు. గృహ నిర్మాణ శాఖలో ఎటువంటి నిధుల కొరత లేదని, క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతాయన్నారు. రాబోవు సంవత్సరం 2026 మార్చి ఆఖరుకు లక్ష్యంగా నిర్ణయించుకున్న గృహాలను పూర్తి చేయవలసి ఉందన్నారు. పి ఎం ఏ వై 2 లో నిర్దేశించుకున్న నిర్మాణాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రీ డిజైన్ చేసి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు అలాగే జల్జీవన్ మిషన్లో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలను అనుసంధానం చేసి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం నరేగా పనులలో చేరిస్తే రాష్ట్రస్థాయిలో మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అమాయక గిరిజనులను మోసం చేసి ఇళ్ల నిర్మించకుండానే ఆయా మొత్తాలను దిగమింగిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. క్రిమినల్ కేసులు పెట్టేందుకు సైతం వెనుకాడేది లేదన్నారు. అదేవిధంగా శాఖపరంగా సరైన పర్యవేక్షణ లేనందున అవకతవకులు జరిగాయన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై శాఖపర చర్యలు ఉంటాయన్నారు. తప్పు చేయని, నిజాయితీగల ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

**మూడు ఆప్షన్లతో హౌసింగ్ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారు మంత్రి ఆనం :** మంత్రి రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేదలకు గృహ నిర్మాణాలు చేసినప్పటికీ, గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ కార్యక్రమంను పూర్తిగా అభాసుపాలు చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంను భ్రష్టు పట్టించిన విధంగానే, మూడు ఆప్షన్లతో హౌసింగ్ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారన్నారు. అనుభవం లేని కాంట్రాక్టర్లకు నిర్మాణ కార్యక్రమాలు అప్పగించడంతో అవకతవకలు జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను ఏమేరకు పూర్తి చేయవచ్చో పరిశీలన చేయాలన్నారు.

### సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి

**శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి** మాట్లాడుతూ అమాయక గిరిజనులను మోసం చేసిన అవినీతి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల 70 శాతానికి పైగా పునాదులు పనికిరాని స్థితిలో ఉన్నాయన్నారు. వాటిని ప్రత్యేక ఇంజనీర్ల బృందంతో పరిశీలన చేయించి తదనగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. విజిలెన్స్ విచారణలో తేలిన 120 కోట్ల అవినీతి సొమ్మును తిరిగి రాబట్టాలన్నారు. భవిష్యత్తులో మరెవరు ఈ విధమైన చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి** మాట్లాడుతూ నియోజకవర్గంలో 2500 నిర్మాణాలకు గాను కేవలం 640 మాత్రమే పూర్తయ్యాయన్నారు. అసంపూర్తి నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో డెల్టా ప్రాంతం అధికంగా ఉన్నందున ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని చోట ప్రైవేటు స్థలాలు కొనుగోలు చేయటానికి చర్యలు చేపట్టాలన్నారు.

**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్** మాట్లాడుతూ నియోజవర్గంలో 9400 మంది లబ్ధిదారులు ఇళ్ల కావాలని డిమాండ్ ఉందన్నారు. అవసరమైన వారికి రెవెన్యూ అధికారులు నిర్ణీత సమయంలో పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. పీఎంఏవై 2 లోని నిబంధనలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

**కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి** మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు గ్రామాలు నుడా పరిధిలోకి రానందున దాదాపు 200 మంది లబ్ధిదారులు నష్టపోతున్నారని, జిల్లా మొత్తంలో కేవలం ఈ ఐదు గ్రామాలు పట్టణీకరణలో భాగం కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గతంలో పూర్తయిన ఇంటి లబ్ధిదారుల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు నూతనంగా పెంచిన మొత్తాలను వర్తింప చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జడ్పీ సీఈవో విద్యా రమ, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ లు అశోక్, విజయన్, వెంకటరమణ, డి ఆర్ డి ఏ పిడి నాగరాజు కుమారి, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.

## బెంగళూరులో మంత్రి నారాయణ బృందం పర్యటన



**నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-వైద్యం** బెంగళూరులో పర్యటనలో పాల్గొన్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్. బెంగళూరులో ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ లు, రియల్టర్స్ తో సమావేశం అయిన మంత్రి నారాయణ, అధికారులు. రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కోసం తీసుకున్న మోడల్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి బృందం. అమరావతిలోనూ ప్రయివేట్ సంస్థల ద్వారా రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేసే ఆలోచనలో ప్రభుత్వం. దీంట్లో భాగంగానే బెంగళూరులో మోడల్స్ ను పరిశీలించిన మంత్రి నారాయణ బృందం.

## ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న





**వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** వింజమూరులో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండలంలోని బుక్కాపురం తదితర ప్రాంతాలలో సుమారు 90 ఎకరాలలో పంట నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షం కురవడం ఈదురు గాలులు రావడం ఇప్పటి దాకా కాపాడిన పంట ఒక్కసారిగా నేలకు ఒరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటి వరకు జాగ్రత్తగా కాపాడిన పంట పాడుకావడంతో పెట్టుబడులు ఏ విధంగా తీర్చాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. ఈ పంట ఇంకొక పది రోజుల్లో చేతికి వస్తుందని ఆనందిస్తుండగా ఈ అకాల వర్షం కురవడంతో ఆశలు నిరాశలు అయ్యాయని రైతన్నలు తెలియజేస్తున్నారు. సుమారు ఎకరాకు రూ.50వేలు నష్టం వాటిలినట్లు తెలియజేస్తున్నారు. పంట నేలకూలిపోవడంతో పెట్టిన పెట్టుబడి నేల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి సహాయం చేయగలరని కోరుతున్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కోవూరులోని సాంఘిక సంక్షేమ, బాల బాలికల వసతి గృహ సముదాయంలో ప్రస్తుతం చేపడుతున్న మరమ్మతుల పనులను నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌అండ్‌బీ ఏఈ చంద్రశేఖర్ అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలబాలికల వసతి గృహ సముదాయంలో జరుగుతున్న మరమ్మతుల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పనులు సాగాలన్నారు. తప్పనిసరిగా నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు ప్రతి పనిలో ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

## జగనన్న గృహాలలో అవినీతి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేస్తాం : మంత్రి కొల్లు పార్థసారధి





**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజక వర్గంలోని తోటపల్లిగూడూరు మండలంలో ఉన్న వరిగొండ గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లో ఎస్టీలకు జగనన్న కాలనీ పేరుతో పక్కా గృహాలు నిర్మించా రు. ఆ గృహాలను సోమవారం గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారధి శనివారం పరిశీలించారు. ఆ గృహాలు బేస్‌మట్టం లెవల్‌కి ఉండడం అవి కూడా నాసిరకంగా నిర్మించి ఉండడం చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. అయితే ఈ గృహాలు నిర్మించిన కాంట్రాక్టర్ సంబంధిత అధికారులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కుమ్మక్కై పెద్ద అవినీతి చేశారని, ఆ అవినీతి కళ్ళముందే కనపడుతుందని పేదలకు ఇచ్చిన గృహాలలో ఇంత దుర్మార్గంగా అవినీతి చేయడానికి సహించేది లేదని వారిపై తక్షణమే కేసులు పెట్టి జైలుకు పంపించాలని మంత్రి పార్థసారధి పోలీసులను ఆదేశించారు. పేదలకు పక్కాగృహాలు నిర్మించేందుకు గత ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పడుతున్న వైఎస్సార్ పార్టీ నాయకులు కానీ అధికారులు కానీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్‌కి సపోర్టర్ చేయడం పేద ప్రజలకు కడుపులు కొట్టడం దుర్మార్గమైన చర్య అని అట్టివారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. జగనన్న కాలనీలో లెవలింగ్ పేరుతో రూ.46లక్షలు లెవలింగ్ చేయకుండానే దోచుకున్నారని ఇలా పేద ప్రజలకు చెందాల్సిన పక్కా గృహాలు నిర్మించకుండానే బిల్లులు కూడా చేసుకున్నారని వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని పేదల ఇళ్లపై అక్రమాలు చేసిన ఏ ఒక్కరిని ఉపేక్షించేది లేదని వారిని కఠినంగా శిక్షించి పూర్తి విచారణ జరిపి పేద ప్రజలకు న్యాయం చేసేందుకు ఓట్లపై ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి పార్థసారధి భరోసా కల్పించారు. అయితే ఎస్టీ, ఎస్సీలు పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుంచి మరో 50 వేల రూపాయలు అదనంగా ఇచ్చేందుకు కూడా ముఖ్య మంత్రితో మాట్లాడి మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. మాజీ మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేద ప్రజలకు కట్టించవలసిన ఇళ్లలో కూడా అవినీతి చేసి కాంట్రాక్టర్ల వద్ద లంచాలు దండుకుని నీచ చరిత్రకు దిగజారాడని సోమిరెడ్డి ఘాటుగా విమిర్శంచారు. అయితే పేద ప్రజలను మోసం చేసి ఆయన మాత్రం ఒక ప్యాలెస్ నిర్మించుకున్నారని అందులో ఒక బాత్రూమ్ లక్షల రూపాయలలో ఉంటుందని, అలాగే చేతులు కడుక్కునే షింక్ లక్షల రూపాయలు విలువ చేస్తుందని అలా ఆయన రాజభోగాలు అనుభవిస్తూ పేదలకు మాత్రం కాలుతో తంతే పడిపోయే విధంగా ఇల్లు నిర్మించడం చాలా దుర్మార్గమని ఆయన విమర్శించారు. జగనన్న కాలనీలో పక్కా గృహాల నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైయిరీ తక్షణమే వేయాలని ఆయన మంత్రి పార్థసారధిని కోరారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్విత పరిష్కారం



**మనుబోలు ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** స్థానిక వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద రీ సర్వే పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దారు సుబ్బయ్య మాట్లాడుతు రీ సర్వేతో ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు అన్నిటికి ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలందరు రీ సర్వేకి సహకరించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మాజీ వైస్ ప్రెసిడెంట్ దండు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ భూములు ఎవ్వరైనా అక్రమించి ఉంటే వాటిని విడిపించి హద్దులు ఏర్పాటు చేయాలని మరియు భూమి హెచ్చు తగ్గుల వివాదాలు ఏమైనా ఉన్న వాటిని కూడా రికార్డులు పరిశీలించి సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా తహసిల్దారుకి తెలియజేశారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి రీ సర్వేపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు టిడి మంజుల,వీఆర్ఓ నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్‌రెడ్డి పట్టాభిరామిరెడ్డి, సాని వెంకటర మణయ్య, ముంగర విజయబాస్కర్‌రెడ్డి, పచ్చిపాల చంద్రశేఖర్‌రెడ్డి, రావుల అంకయ్యగౌడ్, శివుడు రాజాగౌడ్,మండల అధికారులు నాయకులు పాల్గోన్నారు.

## జగనన్న కాలనీలలో కోట్ల రూపాయలు అవినీతి



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** గత వైసీపీ ప్రభుత్వం జగనన్న లేఅవుట్ పేరుతో పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించింది, ఆ గృహాలలో కోట్ల రూపాయలలో అవినీతి జరిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి శుక్రవారం తోటపల్లిగూడూరు మండలంలో ఉన్న వరిగొండ గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఏ పథకం తీసుకున్న అవినీతి అక్రమాలతో నిండిపోయిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఏర్పాటు చేసిన పక్కా గృహాలలో అంతులేని అవినీతికి పాల్పడి వందల కోట్లు సంపాదించుకున్నారని ఆ గ్రహం వ్యక్తం చేశారు. అయితే ఏ ప్రభుత్వం అయినా పేదలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు కావచ్చు, పక్కా గృహాలు కావచ్చు, ఎందులోనైనా అవినీతికి పాల్పడితే అధికారులను గాని, రాజకీయ నాయకులను గాని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పేదలకు న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని ఆయన తెలిపారు. విలేకర్ల సమావేశంలో టిడ్కో ఇళ్లపై జగన్‌మోహన్‌రెడ్డి లోన్లు తెచ్చుకున్నాడని, అవి తిరిగి కట్టమని లబ్దిదారులను బ్యాంకర్స్ వేధిస్తున్నారని విలేకర్లు ప్రశినంచారు. అందుకు మంత్రి కొల్లు పార్థసారథి సమాధానం ఇస్తూ 2014-2019 మధ్యలో టీడీపీ ప్రభుత్వం ఆ టిడ్కో గృహాలను నిర్మించిందని, అప్పుడు ఒక్క ఇంటిపై కూబా బ్యాంకులో లోన్ లేదని, 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఇళ్లపై కూడా లబ్దిదారుల పేరుతో లోన్లు తెచ్చి వాటిని ఎక్కడ ఖర్చు పెట్టాడో ఎవరికి తెలియదని సమాధానం ఇచ్చారు. కానీ బ్యాంకు మేనేజర్లకు అధికారులకు తెలియకుండా జగన్‌మోహన్‌రెడ్డి టిడ్కో ఇళ్లపై లోన్లు తేలేదని బ్యాంకు అధికారులు అప్పటి వైసీపీ ప్రభుత్వం కలిసి లోన్ తీసుకొచ్చారని అందుకు బ్యాంకర్స్ కూడా సమాధానం చెప్పాలని ఆయన బ్యాంకర్స్‌పై ఒత్తిడి తెచ్చారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్ళవద్దని బ్యాంకర్స్‌కు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం నాయకులు బొమ్మి సురేంద్ర, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వరిగొండ చిన్నబాబురెడ్డి, కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణమ్మ పేటలో పర్యటించిన తహసిల్దారు



**సీతారామపురం ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని నారాయణమ్మపేట ఎస్‌సి కాలనీలోని దళితలకు సంబందించిన శ్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని కోరుతు ఇటీవల తహసిల్దారు కార్యాలయం నుండి దళితులు ధరఖాస్తు చేసుకోవడంతో తహసిల్దారు కృష్ణారెడ్డి దళితులకు చెందిన శ్మశాన వాటికకు దారి కల్పించిన ప్రక్రియలో భాగంగా నారాయణమ్మపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నారాయణమ్మ పేట గ్రామంలో త్వరలో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తుల నుండి సూచనలు సలహాల మేరకు స్మశాన వాటిక కోసం దారి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో దళితనాయకులు కలివెల ఎలిషకుమార్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యాక్షులు బొగ్గవరపు రత్నం, సర్వేయర్ ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వలేటి శ్రీధర్ నాయుడు ఏకగ్రీవ ఎన్నిక





**కందుకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష నిగా వలేటి శ్రీధర్ నాయుడు ఎన్నిక య్యారు. శుక్రవారం కందుకూరు బార్ అసోస యేషన్ ఎన్నికలు సీనియర్ న్యాయవాది తల్లపనేని గోపాలకృష్ణ మూర్తి అద్యక్షతన బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా వలేటి శ్రీధర్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా శింగరాజు పవన్ కుమార్‌లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అలాగే జాయింట్ సెక్రటరీగా సీహెచ్ రవీంద్రనాథ్, సీహెచ్ సింహాద్రి, జూనియర్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఎస్‌కే యాసిన్ భాషాలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల నందు ఎన్నిక కాబడిన అభ్యర్థులకు సీనియర్ న్యాయవాదులైన కేవీ లక్ష్మీరామణ, బెజవాడ కృష్ణయన్, సన్నెబోయిన శ్రీనివాసులు, బీఎన్ మురళీకృష్ణ, సీహెచ్ హరికృష్ణ, ఐ.ప్రసాద్‌రెడ్డి, భాస్కరరావు, టి.తిరుమలరావు, కే.హరికవిశ్వరరావు, హెచ్ రాజశేఖర్, రాధయ్య, పి.గరిసన్, కనిమెల్, తదితర న్యాయవాదులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉదయగిరి నుంచి కర్నూలుకు సూపర్‌లగ్జరీ బస్సు సర్వీసు ఏర్పాటు



**ఉదయగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సూచనలతో ఉదయగిరి నుంచి కర్నూలుకు ఈనెల 7వ తేదీ నుంచి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ బస్సు ఉదయగిరిలో ఉదయం 7గంటలకు బయలుదేరి బద్వేలు, మైదుకూరు, నంద్యాల మీదుగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కర్నూలు బయలుదేరి, రాత్రి 9గంటలకు ఉదయగిరి పట్టణానికి చేరుతుందని డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు.

## సైడు కాలువలు నిర్మించాలని మహిళల ధర్నా



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని మైపాడు బీసీ కాలనీలో సైడు కాలువలు నిర్మించకుండా సిమెంటు రోడ్డు వేస్తున్నారని శుక్రవారం మహిళలు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించారు. అనంతరం మహిళలు మీడియాతో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా సైడు కాలువలు మంజూరైనప్పటికి వాటిని పూర్తి చేయకుండా రోడ్డు వేయడంతో మురికి నీరు పోయే వీలు లేక కాలనీలో చేరి దుర్గంధం వ్యాపించిందని దీని వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం దీనికి కారణం అని వారు పేర్కొన్నారు. ప్రధానంగా సైడు కాలువల నిర్మాణం పూర్తి చేసి ఆ తర్వాత రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని వారు కోరారు. కాలువల నిర్మాణం పూర్తి చేసి మురికి నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయంలో అన్నదానం

**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలో గల కోడూరు గ్రామంలో ఉన్న వృద్దుల అనాధ ఆశ్రమంలో తేలిమేటి యశోదమ్మ రెండో వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం సందర్భంగా ఆమె కుమారుడు ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించే వారని, వారు ఉన్నప్పుడు పేదల సహాయార్థం ఏదో ఒక రూపంలో పేదలకు సహాయం చేస్తూ వచ్చే వారని, అదే విధంగా వారి మరణానంతరం వారికి ప్రతి సంవత్సరం జరుపుకునే సంవత్సరికం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం జరిపి ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటాం అని ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తేలిమేటి విజయ్ కుమార్, తేలిమేటి సునీల్, చింత దేవ ప్రసాద్, కావలి సురేష్, చెన్నకేశవులు, చక్రి, శివమార్తెలు ప్రసూన, సుజాత, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పైలేరియా బాధితులకు కిట్లు పంపిణీ



**ఉదయగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల కేంద్రంలో జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ ఆదేశాల మేరకు పైలేరియా బాధితులకు కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషాద్ బాబు గండిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 20 మంది పైలేరియా బాధితులకు కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ టబ్బు, జగ్గు, అయింట్‌మెర్, టవల్, సోపు అందజేశారు. ఈ కార్యక్రమంలో పైలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21 మండలాలతో ఉదయగిరి జిల్లా ఏర్పాటు చేయాలి



**ఉదయగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉదయగిరిని జిల్లాలు చేయడమే ప్రధానమైన డిమాండ్ అని, జిల్లా సాధన కమిటీ సభ్యులు తెలిపారు. ఈఈ ప్రాంతం పరిసర ప్రాంతంలోని 21 మండలాలతో ఉదయగిరి జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఈ మెట్ట ప్రాంతం వివక్షతకు గురైందని అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు. అలాగే 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి జిల్లాకు పోవాలంటే మెట్ట ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. నేటికి తాగు, సాగునీరు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ఈ మెట్ట ప్రాంతం జిల్లాగా ఏర్పడితే నిరుద్యోగ సమస్య కొద్దిగానైనా తీర్చమని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు దస్తగిరి, అహ్మద్, జిల్లా సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం గుంపులుగా చేరిన చుక్కల దుప్పిలు

**ఉదయగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పరిసర ప్రాంతాలలో వేసవి కాలం నేపథ్యంలో ఉదయగిరి అటవీ ప్రాంతంలోని వన్యమృగాలు తాగునీటి కోసం నివాస ప్రాంతాల్లోకి వ్యవసాయ భూముల్లోకి గుంపులు గుంపులుగా వస్తున్నాయి. బండగానిపల్లి, బిజ్జంపల్లి మార్గా మధ్యలో వెళ్తున్న కొందరికి తాగునీటి కోసం వచ్చిన చుక్కల దుప్పిల మంద కంటపడింది. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు వన్యమృగాల కోసం మంచినీటి కుంటలు ఏర్పాటు చేయాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## కాశీనాయన క్షేత్రంలా తిమ్మయ్య గుంటను మార్చొద్దు

**ఉదయగిరి, ఏప్రిల్4, ప్రభాతవార్త :** వైఎస్సార్ కడప జిల్లాలోని జ్యోతి క్షేత్రం కాశినాయన ఆశ్రమంలో అటవీ శాఖ అధికారులు కూల్చి వేసిన విషయం తెలిసిందే. అది మరువకముందే ఉదయగిరి మండలందే కూరుపల్లి అటవీ ప్రాంతంలో అవధూత కాశి నాయన చిన్న వయసులో తిరిగాడిన తపస్సు చేసిన తిమ్మయ్య గుంట వద్ద నిర్మించిన కట్టడాలను అటవీశాఖ అధికారులు కూల్చకూడదని భక్తులు ప్రాధేయపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు ఈవిషయంపై స్పందించాలని కోరారు.

## నాగార్జున స్కూల్ లో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు - ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు




**పొదలకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం రాత్రి 38 వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైనవారికి, అలాగే చదువులో మంచి ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపకులు ఎన్ బాలసుబ్రమణ్యం, గాయత్రీ దేవి, జిల్లా సైన్స్ అధికారి డి కరుణాకర్ రెడ్డి, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గౌరవ అతిథులుగా పొదలకూరు ట్రీస్ సంస్థ అధ్యక్షులు షేక్ నౌరోజ్, సైన్సు ఉపాధ్యాయుడు ఏవి సుధాకర్ లు పాల్గొని మాట్లాడారు. సమావేశం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.

## ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులు



**అనంతసాగరం, ఏప్రిల్4,ప్రభాతవార్త:** ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులు అన్‌లైన్ ద్వారా స్వీకరిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకో వాలని, ఆర్థిక చేయూత అందించడం కొరకు ప్రభుత్వం మార్గద ర్శకాలు విడుదల చేసిందని దీనిప్రకారం ఏప్రిల్ 11నుండి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సింగపేటలో రీ సర్వే పై గ్రామసభ




**అల్లూరు,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలో ని సింగపేటలో శుక్రవారం రీ సర్వే పై అల్లూరు తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా అల్లూరు మండలం లో సింగపేటలో ముందుగా రి సర్వే ప్రారంభిస్తున్నామని సింగపేట లో సుమారు 7000 ఎకరాలు రి సర్వే నిర్వహించేందుకు రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు రీ సర్వే జరిగేటప్పుడు రైతులందరూ సహకరించాలని ఏవైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు బండి అమర్ రెడ్డి మాట్లాడారు ముందుగా అంకమ్మ దేవస్థానం నుండి రి సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ అశోక్. ఆర్ ఐ ప్రభుదీప్ .వీఆర్వో సతీష్ గ్రామ సర్వేర్లు. వీఆర్వోలు. సచివాలయ సిబ్బంది అలగర రమణయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## తిమ్మసముద్రం చెరువు కరతుమ్మచెట్లవేలం



**జలదంకి,ఏప్రేల్4,ప్రభాతవార్తః**జలదంకి మండలం కేశవరం పంచాయతి పరిధిలోని తిమ్మసముద్రం చెరువు కరతుమ్మచెట్ల వేలంపాట స్థానిక కమ్యునిటి హాలులో శుక్రవారం నిర్వహించారు.ఇరిగేషన్‌ఎఇ మాల్యాద్రి ఆద్వర్యంలో చేపట్టిన వేలంలో పలువురు స్థానికులు,స్థానికేతరులు పాల్గొన్నారు.ఆరుగురు ధరవత్తురుసుం చెల్లించారు.ముందుగ వేలంకు సంబందించిన నియమ నిభంధనలను గూర్చి ఎఇ మాల్యాద్రి చదివి వినిపించారు.అనంతరం నిర్ధారించిన 39వేలతో పాట ప్రారంమై పోటాపోటీగ సాగింది.చివరకు హెచ్చుపాటదారుడైన గంగపట్ల మాలకొండయ్య దక్కించుకున్నారు.ఈకార్యక్రమంచెరువునీటిసంఘ ప్రసిడెంట్ తల్లపనేని మధుసూదన్‌రావు పర్యవేక్షణలో జరుగగ టిడిపినేత కంచర్ల వినోద్.పలువురు రైతులు హాజరై పాట సజావుగ సాగేందుకు చర్యలు తీసుకున్నారు.

## చైతన్యయాత్రలు నిర్వహించండి



**నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-వైద్యం :** విద్యతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమవుతుందని గిరిజన బాల బాలికల డ్రాపౌట్‌ల తల్లిదండ్రులకు చైతన్య యాత్రలు నిర్వహించి వారిని ప్రోత్సహించి బాల బాలికలను గురుకుల పాఠశాలలో చేర్పించేలా చూడాలని యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రాపూర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం నగరంలోని జై భారత్ హాస్పిటల్‌లో జనరల్ బాడీ సమావేశం రాపూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పొట్లూరి శ్రీనివాసులు, తలపల రమేష్, గందల శ్రీరాములు, ఎల్లంపల్లి కృష్ణకుమారి, రాచగిరి శ్రీనివాసులు, వేటగిరి మోహన్‌రావు, పొట్లూరి లక్ష్మీ ప్రసాద్, మోపూరు వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 5,6,7,8 తరగతుల గిరిజన బాల బాలికలను ఇందుకూరుపేట, కోవూరు, కొడవలూరు, బుచ్చి, విడవలూరు, తోటపల్లిగూడూరు, కావలి, బోగోలు, అల్లూరు మండలాల గిరిజన బాలబాలికలను సమీప గురుకుల పాఠశాలలో చేర్పించాలని ప్రతి మండలంలో వాలంటీర్లను ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థికి రూ.5 వందలు వంతున పారితోషికం ఇవ్వడంతో పాటు అందరికన్నా ఎక్కువ మంది విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించినయెడల రూ.10వేలు బహుమతి అందించాలని తీర్మాణం చేశారు. నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు స్కిల్ డవలప్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానం ఆమోదించడమైంది.

## రీసర్వే పైన గ్రామ సభలు




**బిట్రగుంట ఏప్రిల్ 4 (ప్రభాతవార్త ):** బోగోలు మండలం లోని బిట్రగుంట, అల్లిమడుగు గ్రామాలలో శుక్రవారం రెవిన్యూ భూములు రీసర్వే పైన గ్రామ స్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు వారి భూముల సర్వే నిమిత్తం అవసరమైన డాక్యుమెంట్లు సర్వే బృందానికి అందించాలని సూచించారు. ఆయా గ్రామసభ లలో మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, డిప్యూటీ తహసీల్దార్ భరతకుమార్, సర్వేయర్, విఆర్ఓ లు పాల్గొన్నారు.

## రైతులకు రీ సర్వేతో ఎంతో ఉపయోగకరం



**చేజర్ల ఏఫ్రిల్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతులకు సంబందించి భూములు రీ సర్వే కార్యక్రమం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తహసిల్దారు బి .మురళీ తెలిపారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని చిత్తలూరు గ్రామంలో శుక్రవారం రీసర్వేపై ర్యాలీ నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రీ సర్వే అనంతరం ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేసుకోవాలని కోరారు. రీ సర్వేపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులు పాల్గోన్నారు.

## ఏటూరులో భక్తి శ్రద్దలతో సరస్వతీపూజ



**చేజర్ల ఏఫ్రిల్ 4 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఏటూరు గ్రామంలోని ఎస్సి ప్రాధమిక పాఠశాలలో శుక్రవారం శ్రీ సరస్వతీ పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పూజారి బాల సుబ్రమణ్యం ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి విద్యార్థి తల్లిదండ్రులు, అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. విద్యార్ధులకు సరస్వతీ అమ్మవారి ఆశీస్సులు ఉండి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగినేని రమణయ్య, సహపాధ్యాయులు బోయపాటి వెంకటరత్నం, ఎస్ఎంసి చైర్మన్ రమేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## వైసీపీ మండల కార్యదర్శిగా అర్జున్ తులసీరామ్



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట వైఎస్సార్సీపీ మండల కార్యదర్శిగా అర్జున్ తులసీరామ్ ఎంపికయ్యారు. కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సూచన మేరకు వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్జున్ తులసీరామ్‌ను వైఎస్సార్సీపీ మండల కార్యదర్శిగా నియమించారు. ఈ నియామకం పట్ల తులసిరామ్ హర్షం వెలిబుచ్చారు. తనకు ఈ పదవి లభించడంతో సహకరించిన మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి, మండల అధ్య క్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డికి, రాష్ట్ర రైతు విభాగం ప్రతినిది బట్టేపాటి నరేందర్‌రెడ్డి, ఎస్కే షబీర్‌కి, ఇతర ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని తులసిరామ్ పేర్కొన్నారు.

## అనాధ శరణాలయంలో అన్నదానం



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలో గల కోడూరు గ్రామంలో ఉన్న వృద్దుల అనాధ ఆశ్రమంలో తేలిమేటి యశోదమ్మ రెండో వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం సందర్భంగా ఆమె కుమారుడు ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించే వారని, వారు ఉన్నప్పు డు పేదల సహాయార్థం ఏదో ఒక రూపంలో పేదలకు సహాయం చేస్తూ వచ్చే వారని, అదే విధంగా వారి మరణానంతరం వారికి ప్రతి సంవత్సరం జరుపుకునే సంవత్సరికం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం జరిపి ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటాం అని ఉదయ్ కుమార్ తెలిపారు. తేలిమేటి విజయ్ కుమార్, తేలిమేటి సునీల్, చింత దేవ ప్రసాద్, కావలి సురేష్, చెన్నకేశవులు, చక్రి, శివమార్తెలు ప్రసూన, సుజాత, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ను కలిసిన మాణిక్యరావు




**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాత వార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం సెక్రెటరీగా మాణిక్యరావు నియమితులైన సందర్భంగా శుక్ర వారం నెల్లూరు జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను వైకాపా పార్టీ కోసం పనిచేస్తానని తెలియజేశారు. కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, సురేష్, జెడ్డా సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రీ సర్వే ఉపయోగించుకోండి




**విడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరు గ్రామ పంచాయతీలో రీసర్వే ప్రాజెక్టు కార్యక్రమం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కలిగిన పతి రైతు సంబంధిత పత్రాలుతో రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు, ఫోన్ లింక్ మొబైల్ విఆర్ఓకి అందజేయాలని తెలియజేశారు. అలాగే రి సర్వే జరిగే సమయంలో భూమి కలిగిన పట్టాదారులు భూమి వద్ద ఉండి విస్తరణం, తప్పిదాలు ఉంటే సరి చేసుకోవాలన్నారు. రైతులు రీ సర్వే విషయం నిర్లక్ష్ యం చేస్తే భూమికి సంబంధించి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. డిఐఓఎస్ నరసింహమూర్తి, మండల సర్వేయర్ మస్తాన్ భాష, ఆర్ ఐ అబ్దుల్ సలాం, వీఆర్వో మస్తాన్ పాల్గొన్నారు.

## 30 ఎకరాల గడ్డివామి దగ్ధం



**పొదలకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** అంకుపల్లి గ్రామంలో శుక్రవారం మ ధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో అదే గ్రా మానికి చెందిన చడమాల వెంకట రమ ణయ్య అనే వ్యక్తికి చెందిన 30 ఎకరాల గడ్డివామి దగ్ధమైంది. ఆస్తి నష్టం సుమారు రెండు లక్షల రూ పాయలు ఉంటుందని ప్రాథమిక అంచనా. సమా చారం అందిన వెంటనే పొదలకూరు ఫైర్ ఇంజన్ వెళ్లి మంటలను అదుపు చేసింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వ్యక్తిగత కక్షలతో తగలబెట్టి ఉండొచ్చని బాధితులు ఆరోపిస్తున్నారు.

## ప్రతిభాపాటవ పరీక్షలో విజేతలకు బహుమతులు



**వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలల విద్యార్ధులకు జరిగిన ప్రతిభా పాటవ పరీక్షలలో విజేతలైన విద్యార్ధులకు బహు మతులను అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ ప్రతిభా పరీక్షలలో పంచాయతీ పరిధిలోని మోటచి ంతలపాలెం ప్రాధమిక పాఠశాలకు చెందిన టీవీ రామచరణ్ ప్రధమ స్థానాన్ని పొందగా వింజ మూరు బీసీ కాలనీకి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్ధులు షేక్ షాహిద్ ద్వితీయ, సీహెచ్ యస్మిత తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ విద్యార్థులకు ఎంపీపీ ఇనగనూరి మోహన్‌రెడ్డి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ చేతుల మీదుగా విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న నాటి నుండే విద్యార్ధులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించడం సంతోషకరమైన విషయం అన్నారు. భవిష్యత్తులో పోటీ పరీక్షలు అంటే భయం లేకుండా నిర్భయంగా ఎదు ర్కొనడానికి మంచి అవకాశంగా ఉంటుందన్నారు. అంతే కాకుండా పోటీ పరీక్షలు ఎలా ఉంటాయో అనే విషయాన్ని తెలుసుకోగలుగుతారన్నారు. ఇలాంటి పరీక్షలను నిర్వహించడం విద్యార్ధులకు బంగారు బాట వేయడమేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ఎంపిక చేసిన నాసా



**వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** వింజమూరు శ్రీ చైతన్య స్కూల్‌లోని విద్యార్దులు వారిలోని ప్రతిబను రాష్ట్ర నలుమూలాలు దాటి ప్రపంచ అగ్రగామి దేశమైన అమెరికా రాకెట్ లాంచింగ్ సంస్థ, చైతన్య స్కూల్ విద్యార్థులు చేసిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ఫస్ట్ ప్రైజ్‌గా ఎంపిక చేయడం అభినందనీయంగా ఉందని శ్రీ చైతన్య జనరల్ మేనేజర్ కొండారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 63 ప్రాజెక్టులను పంపించగా అందులో మొదటి బహుమతిగా వింజమూరు శ్రీ చైతన్య స్కూల్ ఉండడం ఈ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక వరంగా భావించవచ్చని ఆయన కొనియాడారు. మట్టిలో మాణిక్యంలాగా ఈ 6 మంది విద్యార్థులు హర్షిత్, వరుణ్ తేజ్, అహ్మద్ ఖానన ,గౌరిశ్రీ, హితశ్రీ, గణేష్‌కుమార్, లక్ష్మీ నరసింహ వారిలోని ప్రతిభను గుర్తించి వారిని ఎంతగానో ప్రోత్సహించి జిల్లా నలుమూలల వింజమూరుని అగ్రగామిగా నిలపడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందని వారు తెలియజేశారు. జోనల్ కోఆర్డినేటర్ సయ్యద్ భాషా, నాగరాజు, ప్రిన్సిపాల్ మమత, నాసా ఇన్‌ఛార్జీ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నవానకే చిద్రమైన జగనన్న కాలనీ రోడ్డు



**బుచ్చి ఏఫ్రిల్ 4 ప్రభాతవార్త :** వవ్వేరుకు వెళ్ళే దారిలో వున్న జగనన్న కాలనీ రోడ్డు చిన్న వానకు చిధ్రమై పోయింది. కనీసం కాలు పెట్టి తీసేందుకు కూడా వీలు లేని పరి స్థితిఏర్పడింది. కాల నీలలో ఇళ్ళుకట్టు కున్నవారు నానా అవస్థలు పడుతు న్నారు. కాలనీలకు మౌళిక వసతులు లేవని పాల కులు స్పందించి జగనన్న కాలనీకి మౌళిక వసతులు కల్పించాలని కోరుతు న్నారు.

## 27మందితో మండల వైసీపీ కమిటీ
## బీసీల్లో 2కులాలు మినహా మిగిలివారికి అన్యాయం

**వలేటివారిపాలెం ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల వైసీపీ కమిటీని 27మంది సభ్యులతో ప్రకటించారు. ఇందులో అధ్యక్షులు ఒకరు, ఉపాధ్యక్షులు ముగ్గురు, జనరల్ సక్రటరీలు ముగ్గురు, సక్రటరీలు 5గురు, ట్రజరర్ ఒకరు, మరో 15మంది సభ్యుల కమిటీని నియమించారు. ఈ మేరకు వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర వైసీపీ కార్యాలయం పేర శుకృవారం ప్రకటన విడుదల చేశారు. కమ్మ, రెడ్డి, యాదవ, ఎస్సీ సామాజిక వర్గాలే ఎక్కువగా నియమితులయ్యారు. 9మంది ఓసీలకి బీసీలకు ఎస్సీలకు ఒక్కొక్క సామాజకి వర్గానికి 9మంది చొప్పున కేటాయించారు. ఇందులో అధ్యక్ష పదవిని కమ్మ సామాజిక వర్గానికి కేటాయించారు. ఉపాధ్యక్ష పదవులను రెడ్డి, యాదవ సామాజిక వర్గాలకు ఇచ్చారు. బీసీల్లో 7పదవులను యాదవులకి, రెండు పదవులను బోయవాల్మికిలు ఇచ్చారు. మిగిలిన బీసీకులాలను విస్మరించారు. అధ్యక్షుడుగా పోలినేనిపాలెంకు చెందిన అనుమోలు లక్ష్మినరసింహం, ఉపాధ్య క్షులుగా నాగిరెడ్డి శివరామిరెడ్డి, పొట్టెళ్ల కిష్టయ్య, జనరల్ సక్రటరిలుగా పర్రె అంకయ్య, మార్తాల ఓబులు రెడ్డి, స్వర్ణ నరసింహం, కోశాధికారిగా గొర్రెపాటి సురేష్, కార్యదర్శులుగా గుర్రం పున్నయ్య, పెయ్యల మల్లికార్జున ప్రగడ శ్రీనివాసులు, కొండాబత్తిన మాధవ, సన్నపురెడ్డి మాలకొండారెడ్డి, సభ్యులుగా వట్టికాళ్ల మాధవ, మద్దు బ్రహ్మయ్య, ముతకని ఏడుకొండలు, ఇరపని వీరవెంకటసత్యనారాయణ, సట్ల అంకయ్య, లింగాబత్తిన మురళి, గడ్డం శివరాం, మల్లెబోయిన నాగార్జున, యనమల శ్రీను, కంచర్ల కోటయ్య, మల్లెబోయిన రవి, ఏపూరి రామారావు, మద్దులూరి వేణు, నేతి మాధవ, గౌడపేరు ఇసాక్ తదితరులు సభ్యులుగా నియమించారు. రెండేళ్లపాటు ఈ కమిటీ పనిచేస్తుందని అధ్యక్షుడు లక్ష్మినరసింహం తెలిపారు. రజక, బలిజ, గౌడ, కంసలి, మంగలి తదితర బీసీకులాలకు ప్రాతినిధ్యం లబించకపోవడంతో ఆయా వర్గాలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

## కండ్రిక చెరువుకట్ట చెట్లు అక్రమ నరికివేతపై ఫిర్యాదు



**జలదంకి, ఏప్రేల్ 4, ప్రభాతవార్త:** జలదంకి మండలం కేశవరం పంచాయతి పరిదిలోని శ్రీరంగరాజపురం కండ్రిక చెరవుకట్ట చిల్లచెట్లు అనుమతిలేకుండ అక్రమంగ కొందరు నరికి తరలించే ప్రయత్నం చేశారని రైతులు ఇరిగేషన్ డిఒకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. తిమ్మసముద్రం గ్రామానికి చెందిన మహేంద్ర ,కొండప నాయుడులు కర్రను నరికి ట్రాక్టర్‌లో తరలించే ప్రయత్నంలో వున్ననేపద్యంలో రైతులు గమనించి విఆర్ఒ దృష్టికి తీసుకుపోగ స్పందించిన ఆయన విఆర్ఎను సంఘటన స్థాలానికి పంపించారు. దీనిని పసిగట్టిన వారు పారిపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారించి భాద్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తిచేశారు.

## నరసింహపురం, చీమలపెంటలో గ్రామ సభలు




**లింగసముద్రం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలంలోని నరసింహపురం, చీమలపెంట గ్రామాలను రెండో విడత రీ సర్వే గ్రామాలుగా చేయగా అందులో భాగంగా ఆయా గ్రామాలలో రైతులకు, ప్రజలకు రీ సర్వ యొక్క ప్రయో జనాల గ్రామ సభలు నిర్వహించి వివరించడమైంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహ శీల్దార్ తెలియజేశారు. రీ సర్వే గురించి అవగాహన ర్యాలీ నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ ఎస్.సీతామహాలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఆర్టీసీ డిపో తనిఖీ

**ఉదయగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఆ సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ నాగేంద్ర ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని అన్ని విభాగాలను సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించడం జరిగిందన్నారు. డిపోకు కొత్తగా ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులను కేటాయించామన్నారు. త్వరలో కర్నూలు బస్సు సర్వీసు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయితీ కార్యాలయము - చెర్లోపాలెం**
కోవూరు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం. 02/2025 తేది: 04.04.2025

**టెండర్ ప్రకటన**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, చెర్లోపాలెం గ్రామ పంచాయతీ 2025-2026 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన కార్మికులను సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులో పాల్గొనదలచినవారు తేది 15-04-2025 మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలుచేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయం పనిచేయువేళలలో సంప్రదించగలరు.

| వ.నెం. | టెండర్ వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది.01.04.2025 నుండి 31.03.2026 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం ఇద్దరు (01) ఒకరును, మంచి నీటి సరఫరా నిర్వహణ స్కీము పనులను చేయుటకు (1) ఒకరును మొత్తం ఇద్దరు (2)ను నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒకనెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt, 27.03.1999 మరియు GO MS NO.57, Dt.13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను | రూ.2000 |

సం/- జి.కరుణ కుమారి, పంచాయతీ కార్యదర్శి,
చెర్లోపాలెం గ్రామ పంచాయతీ, కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

**గ్రామ పంచాయితీ కార్యాలయము, పోతిరెడ్డిపాళెం, కోవూరు మండలం**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.01/2025 తేది.04-04-2025

**టెండరు ప్రకటన**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డి పాళెం గ్రామ పంచాయతీకి 2025-26 సం॥నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీ వారు ఖరారు చేసిన షెడ్యూల్ రేటును అనుసరించి తేదీ: 10-04-2025 గురువారం ఉదయం 10:30 గం నుండి మధ్యాహ్నం 3:00గం వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30గం లకు అప్పటికి హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయం పనివేళలలో తెలుపబడును.

| వ.నెం. | టెండర్ వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేదీ: 01.04.2025 నుండి 31.03.2026 వరకు గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం (6) మందిని, వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు (1) మరియు రక్షిత మంచి నీటి సరఫరా (1) మందిని చొప్పున మొత్తం (8) మందిని నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండర్ ధాఖలు చేయగలరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt. 27.03.1999 నిబంధనలకు లోబడియుండవలెను | 200/- |

సం/- ఎస్.వి.ఎస్.వి.ప్రసాద్ రావు
పంచాయితీ కార్యదర్శి, పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయం

## నేడు ఆరున్నర గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేత



**కోవూరు, ఏఫ్రిల్ 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడుకు సంబంధించి 33/11 కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ నందు చెట్టు కొమ్మలు తొలగించి మరమ్మతులు చేయు దృష్ట్యా పడుగుపాడు ఇండస్ట్రియల్ సర్వీసులకు, చుండుగుంట , తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ పడుగుపాడు తదితర ప్రాంతాల్లో అత్యవసర విభాగం సంబంధించిన వారు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు పై వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ఇందుకు వారు సహకరించాలన్నారు.

## రీ సర్వేపై ప్రత్యేక సమీక్ష



**కోవూరు, ఏఫ్రిల్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో కోవూరు పంచాయతీకి సంబంధించి ఇటీవల పూర్తయిన రీ సర్వేపై రీ సర్వే డీటీ, గ్రామ రెవెన్యూ అధికారులతో తహసీల్దార్ నిర్మలానందబాబా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేకు సంబంధించి సంబంధిత రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిం చాలన్నారు. రైతులు ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాల ప్రకారం ఈ సర్వే కార్యక్రమం పూర్తి కావాలన్నారు. ఈ సమీక్షలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## కన్యాకుమారికి కళాశాల విద్యార్థి సైకిల్ యాత్ర



**కోవూరు, ఏఫ్రిల్ 4 ప్రభాతవార్త :** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతానికి చెందిన బీటెక్ విద్యార్థి జె.ధర్మరాజు భీమవరం నుంచి కన్యాకుమారికి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం కోవూరుకు చేరుకున్న ధర్మరాజుకు సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి ఆతిథ్యం ఇచ్చి పలు విషయాలను చర్చించారు. యువత పట్టుదల పడితే సాధించలేనిది ఏదీ ఉండదని ఆ ఉద్దేశంతో కన్యాకుమారికి సైకిల్ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి తమకు ఎంతో విలువైన సూచనలు సలహాలు ఇచ్చారన్నారు. అనంతరం ధర్మరాజు సైకిల్ యాత్ర నెల్లూరు వైపుకు బయలుదేరింది.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు



**వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కావలి సబ్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని కావలి ఆర్డీఓ వంశీకృష్ణ పేర్కొ న్నారు. శుక్రవారం రెవెన్యూ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్య ంలో వింజమూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో వాగును ఆక్రమించుకొని సాగు చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం వింజమూరు బీసీ కాలనీలో పాతూరు చెరువును ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని విష యంపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ మండల సర్వేయర్లు ఆక్రమణలను సర్వే చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశ నాయక్, ఈఈ ఖాన్, డీఈ రమణరావు, జేఈ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, మండల సర్వేయర్లు, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

